సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం । 7 । డిసెంబర్ । 2024 । పేజీలు : 21



## నేడు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు మంత్రి శ్రీధర్ బాబు

**పార్క్ ఆవరణలో సభా ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి**

**రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లు కేటాయింపు**

3 లో





# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



జనగామ అర్బన్, డిసెంబర్ 0 6, మేజర్ న్యూస్ సూర్య: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం, జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల

మిగతా 2లో..



## నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**ఒక కోటి 23 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**కమ్యూనిటీ హాల్ స్థల దాతలను అభినందించిన మంత్రి**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్6 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర రెండవ రాజధానిగా వరంగల్ నగర సమగ్రాభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని

మిగతా 2లో..

## వీధి కుక్కల దాడి.. చిన్నారికి తీవ్ర గాయాలు



3 లో



## వ్యాపారం ముసుగులో చోరీలు

**గూగుల్ ద్వారా స్పాట్ ఫిక్స్**

**పోలీసులకు చిక్కిన రాయపర్తి ఎస్బిఐ బ్యాంక్ దోపిడి దొంగల ముఠా సభ్యులు**

**పరారీలో ప్రధాన నిందితుడి తో సహా మరో నలుగురు నిందితులు**

**2 కిలోల 520 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక కారు పదివేల, రూపాయలు స్వాధీనం**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

5 లో

## కింగ్ ఫిషర్ లైట్ బీర్లలో నాచు




5 లో

# నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి



మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 38 వ డివిజన్ పడమర కోటలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో కోటి 23 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శుక్రవారం నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే లతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ శంకుస్థాపనలు చేశారు.పడమర కోటలోని 38వ డివిజన్ లో మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే మహిళా కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి, 23 లక్షల రూపాయల వ్యయంతో మహిళల కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులకు,పడమర మధ్య కోటలో సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి, రూ.20 లక్షల వ్యయంతో ఖిలా వరంగల్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ సమగ్ర అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నగర సమగ్ర అభివృద్ధికి 6 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని మంత్రి గుర్తు చేశారు.గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ డివిజన్ కు రోడ్లు డ్రైన్లు నిర్మించామన్నారు.38 వ డివిజన్ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తామని మంత్రి అన్నారు.ఈ కమ్యూనిటీ హాల్ ను కుల మతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉంటూ ఈ కమ్యూనిటీ హాల్ శుభకార్యాలకు ఉపయోగించుకోవాలని తెలిపారు.అవసరం మేరకు మహిళా సమైక్య సభ్యుల సహాయ సహకారాలు అందించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి సూచించారు. కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని దానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించిన మంత్రి వారి సూచనల మేరకు కమ్యూనిటీ హాల్ కు వారి కుటుంబసభ్యుల పేరు నిర్ణయించాలని అధికారులకు సూచించారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రెండు నెలల క్రితం మంత్రి ఈ ప్రాంతం లో పర్యటించిన తరుణం లో ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ.75 లక్షల మంజూరు చేశారని బడుగు బలహీన వర్గాలకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయుక్తం అని అన్నారు.అలాగే హాల్ నిర్మాణానికి ఉచితం గా స్థలాన్ని అందజేసిన దాత ల కుటుంబసభ్యుల దాతృత్వాన్ని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమ దామోదర్ యాదవ్,బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,కమ్యూనిటీ హాల్ స్థల దాత గద్దల రమేష్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మొదటి పేజీ తరువాయి..

సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి విషయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరగాలన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందజేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా అమలు చేస్తోన్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్నిదేవాలయాల అభివృద్ధి కొరకు ఎటువంటి బేషజాలం లేకుండా వంద శాతం సహకరిస్తామని తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సీడీపీ నిధులను కేటాయిస్తామని తెలిపారు.అనంతరం బచ్చన్నపేట, జనగామ, నర్మేట, తరిగొప్పుల మండలాలకు చెందిన మొత్తం 225మంది లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ నెల 5న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలో గెలిచిన రెవెన్యూ శాఖ బృందానికి మంత్రి మెడల్స్ తో పాటు కప్పును అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీవో గోపిరామ్, వార్డు కౌన్సిలర్ సరూప, జిల్లా అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ భవన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

### నేడు ప్రారంభించనున్న మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు



గీసుగొండ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ పరిధిలోని గొర్రె కుంటలో నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ భవన్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి,మున్సిపల్ కమిషనర్ పరిశీలించి వేగంగా పనులు చేపట్టాలని సూచించారు.శనివారం రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు బ్రాహ్మణ భవన్ ను ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఈవీఎం గోదాం పరిశీలన

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ





సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, భాజపా ప్రతినిధి ఏ. విజయ భాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, జనగామ మండల అధికారి గోపిరాం, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఇతర ఎన్నికల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# నేడు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు మంత్రి శ్రీధర్ బాబు



## పార్క్ ఆవరణలో సభా ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

## రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లు కేటాయింపు

గీసుగొండ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ,సంగెం ప్రాంతాల్లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ ఆవరణలో శనివారం నిర్వహించే సభకి పరిశ్రమలు,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ ప్రాంగణంలో శనివారం నిర్వహించే సభకు సంబందించిన ఏర్పాట్లను ప్రజా ప్రతినిదులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు తెలిపారు.అనంతరం సభ సమావేశం వద్ద ఏర్పాట్లపై అధికారులతో కలిసి ఎంఎల్ఏ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్క్ నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లను ఇవ్వబోతున్నమని, అనంతరం కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సందర్శిస్తారని, అందుకు సంబంధిత చేయవలసిన ఏర్పాట్ల పై రివ్యూ మీటింగ్ ఏర్పాట్ల నిర్వహణ పై,తదితర



అంశాలపై చర్చించనున్నారని తెలిపారు.ఇందుకు పరకాల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ఏసిపి తిరుపతి, గీసుగొండ తహాసిల్దార్ రియాజుద్దీన్,సీఐ ఏ.మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడి.. చిన్నారికి తీవ్ర గాయాలు





కాటారం, డిసెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: వీధి కుక్కల దాడిలో ఐదేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడింది. కాటారం మండలం చిదిన్నె పల్లి గ్రామానికి చెందిన మంతెన శేఖర్ కుమార్తె లాస్య పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చిన్నారి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు కుక్కలను తరిమికొట్టారు. తీవ్రంగా గాయపడిన లాస్యను కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వీధి కుక్కల నియంత్రణకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## టీఎస్పీఎస్ సి చైర్మన్ బుర్ర వెంకటేశంను కలిసిన వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్



వరంగల్ లీగల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా ఇటీవల నియమితమైన బుర్ర వెంకటేశంను వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ హైదరాబాదులోని టీఎస్పీఎస్సీ కార్యాలయంలో శుక్రవారం మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.వరంగల్ జిల్లా బిడ్డగా ఉన్నత స్థానములో వుండటం చాలా గర్వకారణమని ప్రత్యేకంగా అభినందించారు.

## నెక్కొండలో టెస్ట్ పర్చేస్



నెక్కొండ డిసెంబర్ 6: వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ నెక్కొండ మండల కేంద్రం లో శుక్రవా రం నిర్వహించిన 'టెస్ట్ పర్చేజ్' లో వివిధ మందుల షాపు నిర్వాహకులు వినియోగదారులకు పక్కా రశీదులను ఇవ్వకపోగా, మెడికల్ షాపుల్లో తప్పనిసరి గా ఉండాల్సిన ఫార్మా సిస్టుల వివరాలను తెలుసుకోకూడదనే రీతిలో చిన్న చిట్టీల పై మందుల ధరలను వ్రాసి రశీదులను ఇస్తున్నట్లు వెల్లడైంది.చిట్టీలపై మందుల తయారీ, ఎక్స్ పైరీ తేదీలు లేకపోవడం మూలంగా గ్రామీణ వినియోగదారులు ఆర్థికంగా, ఆరోగ్య పరంగా మోసపోతున్నారు. ఇకపోతే వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీ నిర్వహించిన టెస్ట్ పర్చేజ్ లో వివిధ రకాల దగ్గు మందులు ప్లాస్టిక్ బాటిల్స్ లో ఉండటం, మందుల షాపుల్లో సరియైన స్టోరేజ్ సౌకర్యాలు లేకపోవడం గుర్తించామని, ప్లాస్టిక్ అవశేషాలు దగ్గు మందులో కలిసే అవకాశం ఉన్నదని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సిసిఐ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి చర్ల సుదర్శన్ లు తెలిపారు. దగ్గు మందు బాటిల్స్ పై డైథిలిన్ గ్లైకాల్ ఇంగ్రిడియంట్ వివరాలు లేకపోవడం వల్ల దగ్గు మందు వాడకం వల్ల చిన్న పిల్లలు తీవ్ర హానికరమైన పరిస్థితులకు గురి అయ్యే అవకాశం ఉన్నదని వినియోగదారుల ప్రతినిధులు తెలిపారు.వీటిపై నిఘా పెంచాలన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు బిఆర్ అంబేద్కర్

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట,06డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించారని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమానికి వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఆర్థిక,సామాజిక,రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాలలో అణగారిన వర్గాలకు సమాన వాటా సమ న్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందు పరచడంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికత మహోన్నత మైనదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్,మార్కెట్ డైరెక్టర్ బచ్చు గంగాధర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న,సిలివేరు శ్రీధర్ యాదవ్,పులి శ్రీను,పాలకుర్తి సారంగపాణి,ఎండీ అన్వర్,కొండేటి బాలకృష్ణ,మరుపట్ల సాయి,ఖీమా నాయక్,సమ్మెట రాం బాబు,చీటూరి రాజు,దుబ్బాక శివ,ఐత సుధాకర్,విలాసారాపు వెంకటేష్, బూర అశోక్,బొంత కాంతం,ప్రశాంత్,మధుకర్,తదితరులు పాల్గొన్నారు.





## డాక్టర్ అంబేద్కర్ నివాళులర్పించిన దళిత నాయకులు

ఆత్మకూర్ డిసెంబర్ 06, సూర్య న్యూస్): మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఆత్మకూర్, నీరుకుళ్ళ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన జాతీయ మాల మానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి మాట్లాడుతూ దళిత జాతి కోసమే కాకుండా భారత రాజ్యాంగా రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు జాతులకు రిజర్వేషన్ కల్పించి అందులో వెనుకబడిన తన జాతి కోసం ఎంతో కష్టపడ్డాడని ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి తన కుటుంబాన్ని వదిలేసి భారతదేశ సమాజానికి తన వంతు కృషి చేసిన ప్రపంచంలో ఏకైక నాయకుడు అంబేద్కర్ కొందరు నాయకులు వివిధ సంఘాలతో పేర్లు పెట్టుకుని దళిత జాతిని విడగొట్టాలని ఆలోచిస్తున్నారు ఇలాంటి ఆలోచన మానుకొని దళిత జాతి కోసం అంబేద్కర్ కన్నా కలల కోసం దళిత జాతి నాయకులు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ దళిత వ్యతిరేక పోరాట కన్వీనర్ పసుల లక్ష్మీనారాయణ కో కన్వీనర్ వంగేటి సత్యనారాయణ గ్రామ కన్వీనర్ న్యాతకాని వనయ్య కిన్నెర చిరంజీవి కుల పెద్ద మనుషులు వంగేటి రవికుమార్ తుప్పరి రమేష్ వంగేటి వేణు సిరిమిళ్ళ రాజేందర్ లక్ష్మణ్ బాలరాజు గోవర్ధన్ శ్రీనివాస్ నీలం భవన్ గజ్జల కర్ణాకర్ పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డా.బీఆర్ అంబేద్కర్



### విద్యుత్తు శాఖ డిఈఈ వై.రాంబాబు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్6,మేజర్ న్యూస్(సూర్య):భారత దేశానికి అతిపెద్ద రాజ్యంగం అందించిన ప్రపంచ మేధావి డా.బీఆర్ అంబేద్కర్ అని విద్యుత్తు శాఖ డిఈ ఈ వై.రాంబాబు అన్నారు.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో ఎస్సీ,ఎస్టీ విద్యుత్తు ఉద్యోగుల ఐక్యవేధిక డివిజన్ అధ్యక్షుడు గబ్బెట సుధాకర్ అధ్యక్షతన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిఈ ఈ వై.రాంబాబు ముఖ్య అతిధిగా హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఈ ఈ మాట్లాడుతూ ఆనాటి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు .దళితుల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రజలే నేరుగా ప్రభుత్వాన్ని ఎన్నుకునే విధంగా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఆయన అందరి వాడని అట్టడుగు వర్గాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించాలనే తపనతో తన కుటుంబాన్ని ఫణంగా పెట్టి కొలంబియా యూనివర్సిటీలో చదివి రాజ్యాంగ రచన చేయడం జరిగిందన్నారు. అందులో అందరికి సమానంగా ప్రాథమిక హక్కులను పొందు పరిచి ప్రత్యేకంగా స్త్రీల హక్కుల కొరకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటు పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈఈ రణధీర్ రెడ్డి,ఏఈ లక్ష్మీ నారాయణ,



రమేష్,ఓ.ఎస్ అరుణ, ఐఎన్టియుసి 327 రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలం ఐలేష్, ఎస్సీ,ఎస్టీ ముఖ్యనాయకులు వై.రాజేందర్,వి.సారయ్య,ఐఎన్ టియుసి యూనియన్ నాయకులు ఎస్.పెద్ది రెడ్డి,రమాచారి,ఓ.యాదగిరి, వాసంశెట్టి శ్రీధర్, అన్వర్,ఏ. రాము,సందీప్,డాన్ సురేష్,రాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల 6 హామీలు, 66 అబద్ధాలు

### బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

### బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

తాడ్వాయి డిసెంబర్ 06మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ఆరు అబద్దాలు66 420 మోసాలకై హామీల అమలుకై ప్రశ్నిస్తు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో తాడువాయి, ఏటూరు నాగారం, మంగపేట మండలాలలో సమ్మక్క సారక్క ద్వారం వద్ద నుండి ద్విచక్ర వాహన భారీ ర్యాలీనీ అధ్యక్షులు బలరాం జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సిరికొండ బలరాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు అధికారం చేపట్టిన 100 రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం చేపట్టి సంవత్సరం పూర్తవుతున్న కూడా ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వారికి వారే అధికారులతో ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే విధంగా ఆర్భాటాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని హామీలపై చార్జి సీటును ప్రజలకు వివరిస్తూ.. ఇచ్చిన





హామీల అమలుకై ప్రజల పక్షాన ములుగు జిల్లా భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ప్రజలను కోరుతూ హామీలు అమలు అయ్యేంతవరకు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ప్రజలను ఉత్తేజపరుస్తూ సాగిన ర్యాలీ తాడువాయి,ఏటూరు నాగారం,మంగపేట కూడలిలా వద్ద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు 66 అబద్ధాలను 420 మోసాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ కొందరికే గుర్తించిందని రైతు భరోసా క్రింద ఎకరానికి 15వేల రూపాయలు రెండు పంటలు పెట్టుబడి సాయం అందలేదని మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు 2500 ఇస్తామని అన్నారు.కానీ ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇల్లు ధరణి పోర్టల్ బంగాళాఖాతంలో వేసి రైతు సమస్యలు లేకుండా చేస్తామని చెప్పి ఇంతవరకు ధరణి సమస్యలు అలానే ఉన్నాయన్నారు. పేద ప్రజలకు ఇంతవరకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ ఊసే లేదు. ఇలా ఎన్నో అమలు గాని హామీలతో ప్రజల ఓట్లను దన్నుకొని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా తలాపున గోదారి తాగడానికి చుక్క నీరు లేదని ఎమ్మెల్యే సీతక్క గత పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వాలను డిమాండ్ చేసిన మంత్రివర్యులు సీతక్క ఈ గోదావరి నీళ్లు స్థానిక చెరువులు నింపి రైతులకు మేలు చేయాల్సిన విషయాన్ని మరిచిపోయి తమ అనుచరులతో ఇసుక మాఫియా ద్వారా అక్రమంగా ఇసుక దందా చేసుకుంటూ జిల్లా అభివృద్ధి మర్చిపోయిందని ప్రజలు గమనించాలని వడ్ల కొనుగోలు విషయంలో క్వింటాలు కు 4-8 కేజీ ల వరకు కట్టింగ్ చేస్తున్న పట్టింపు లేదని, రైతుల పక్షాన నిలబడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్య వర్గ సభ్యులు పల్ల బుచ్చయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జినుకల కృష్ణాకర్,మల్లెల రాంబాబు,జిల్లా కార్యదర్శులు కొత్త సుధాకర్ రెడ్డి,లింగంపల్లి శ్రీనివాస్,మెడిశెట్టి ఓమ్రా, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హన్మంత రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధబోయిన సురేందర్, మాజీ మండల అధ్యక్షులు పాలకుర్తి సాయి బాబా, మండల సభ్యత్వ ప్రముఖ్ ద్యాగల సలెందర్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మన్, సుభాష్ గౌడ్, కుమార్, నవీన్,శ్రీను, వెంకట్ రామ్, రాంకీ,చిన్న, శ్రీను సుమన్, మధుకర్, రాజు, అరుణ్, రఘు, వెంకన్న, దిలీప్,అశోక్,సంజీవ రెడ్డి, బూత్ స్థాయి నాయకులు, పాల్గొన్నారు

# వ్యాపారం ముసుగులో చోరీలు




వరంగల్ క్రైమ్, డిసెంబర్ 0 6, మేజర్ న్యూస్ సూర్య: గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్లో దోపిడీకీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ కమిషనరేట్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనభై లక్షల నాలగువేల రూపాయల విలువ గల రెండు 2కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన వారిలో అర్షాద్ అన్సారీ షేహవాజ్పూర్, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాగా రెండవ నిందితుడు షాఖీర్ఖాన్ ఆలియాస్ బోలెఖాన్, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కాగా హిమాన్షు బిగాం చండ్ జాన్వర్, మోటల గ్రామం, తాలుకా, బుల్దనా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, ప్రస్తుతం పరారీలో మహమ్మద్ నవాబ్ హసన్ ,బదౌన్ జిల్లా, ఉత్తరప్రదేశ్, అక్షయ్ గజానన్ అంబోర్ సైగావ్ గ్రామం, చికిల్లి తాలుకా, మహరాష్ట్ర. సాగర్ భాస్కర్ పునై మోటాల గ్రామం, బుల్దానా జిల్లా, మహరాష్ట్ర కాగా నాల్గవ నిందితుడు కక్రలా గ్రామం, బడాయు జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించారు. అరెస్టు కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యుల తో ముఠా ఏర్పాడ్డారని తెలిపారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో ఉండే బ్యాంక్లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించేవాడని తెలిపారు. నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితుల కలిసి హైదరాబాద్కు చేరుకున్నారని పేర్కొన్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారని, ఈ ముఠా ముందుగా గుగూల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి బ్యాంక్లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్ధపడినట్లు చెప్పారు. చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెలవారితే 19 తేదీన నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడైన హిమాష్ను డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతాని చేరుకున్నారని పేర్కొన్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారు జామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారని తెలిపారు. అనంతరం మిగితా అరుగురు నిందితులు పంట పోలాల ద్వారా నిందితులు రాయపర్తి కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకోని అక్కడ ఉన్న కిటీకిని నిందితులు తోలగించి బ్యాంక్ లోనికి చొరబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరీటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేశారని తెలిపారు. ఇద్దరు నిందితులు తొలగించిన కిటీకి వద్ద కాపలగా ఉంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం



తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో ఉన్న మూడు లాకర్లను ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులో ఉన్న సూమారు 13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకోని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్లే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్ను ఈ ముఠా ఎత్తుకెళ్లారు. చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ లో కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకోని నిందితులు చోరీ సోత్తును ఏడు సమాన వాటాలు పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు వీడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్కు తిరిగి వెళ్లిపోయినట్లు తెలిపారు. భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు వెస్ట్జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్కుమార్ల అధ్వర్యంలో పదికి పైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుల పట్టుకోవడం కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలో వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేసి వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేదించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడం లో ప్రతిభ కనబరిచిన వెస్ట్జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య,భోజరాజు,కిరణ్కుమార్, ఆత్మకూర్ ,రఘునాథ్పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్రావు, మహెందర్ రెడ్డి, అబ్బాయ్య, పవన్కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్పాషాతో పాటు ఎస్.ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల ఘన నివాళులు



హనుమకొండ, డిసెంబర్ 06 ,మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో దోపిడీకి, అన్యాయాలకు బలైపోతున్న అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లోని వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ రూప శిల్పియే కాకుండా సామాజిక సామరస్యానికి అజరామరమైన ఛాంపియన్గా నిలిచారని కొనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి భారత రాజకీయాల్లో అత్యంత ప్రధాన నాయకునిగా ఎదిగారని పేర్కొన్నారు. అంబేద్కర్ విలువల కోసం మనం నిత్యం శ్రమించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేలతో కలిసి



నివాళులు అర్పించారు.



# కింగ్ ఫిషర్ లైట్ బీర్లలో నాచు

ఇనుగుర్తి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని లక్ష్మి వైన్ షాప్ లో కల్తీ బీర్లను అమ్ముతున్నారని శుక్రవారం సాయంత్రం యువకులు వైన్ షాప్ ముందు ఆందోళనకు దిగారు.బాధిత యువకులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మి వైన్ షాప్ లో కేసు బీర్లను కొనుగోలు చేయగా వాటిని సేవించిన యువకులు వాంతులు చేసుకొని అస్వస్థకు గురికావడంతో యువకులు ఉక్రోషంతో వైన్ షాప్ ముందుకు వెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేసి వైన్ షాప్ ను బలవంతంగా మూసారు.వైన్ షాప్ ముందు ఆందోళన చేస్తూ






తమకు న్యాయం చేయాలని,కల్తీ బీర్లను విక్రయిస్తున్న యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ సంఘటన స్థలానికి చేరుకొని యువకులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల

# ప్రజా ఉద్యమం ఉధృతం చేయాలి

### అట్టహాసంగా ప్రారంభం అయిన సిపిఎం జిల్లా మహాసభలు భారీ ర్యాలీ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




ఏటూరునాగారం. డిసెంబర్ 6.మేజర్ న్యూస్ సూర్య : దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమాలు ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. ఏటూరు నాగారం మండల కేంద్రం లో సిపిఎం పార్టీ ములుగు జిల్లా రెండవ మహాసభల సందర్భంగా జడ్ పి హై స్కూల్ నుండి భారీ ర్యాలీ డి జే సౌండ్స్, కోయ డోలి నృత్యాలు చేస్తూ మహాసభ ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి అధ్యక్ష తన జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మినేని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలోకి కూరుకు పోతుందని ప్రజలంతా ఎర్ర జెండా వైపు చూస్తున్నారని అన్నారు. దానికి నిదర్శనమే శ్రీలంకలో ఎర్రజెండా రాజ్యాధికారానికి రావడం అని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నయా ఉదార వాద విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలును పక్కకు పెట్టి హైడ్రా పేరుతో, మూసి సుందరీకరణ పేరుతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. రైతన్ననికి రుణమాఫీ చేస్తామని పూర్తిచేయలో చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు. బూర్జువా పార్టీల రాజకీయ నాయకులు ఒకరిని ఒకరు సన్నాసి ,చవట అని తిట్టుకుంటూ ప్రజా సమస్యలపై చర్చ లేకుండా చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి కార్మికుల సంక్షేమాన్ని, కనీస వేతనాల గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. 6 గ్యారంటీలో అమలు కోసం మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ మహాసభను ఉద్దేశించి భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం సజాన వనరులను దోచుకుంటున్నారని అన్నారు. గిరిజనుల హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు ఎగదోస్తున్నారని విమర్శించారు. వలస ఆదివాసీల సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని వారికి మౌలిక వసతులు కల్పించాలని త్రాగునీరు, రోడ్లు, కరెంటు సౌకర్యం కల్పించాలని, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఉన్నది చదువుల కోసం కులం సర్టిఫికెట్ ఎస్టి కోయా అని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బండారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, పిట్టల రవి, బి సాంబశివ, రత్నం రాజేందర్, ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, జ్ఞానం వాసు, సౌమ్య, వంక రాములు, చిరంజీవి, సుధాకర్, ఐలయ్య, గపూర్ పాషా, చిట్టిబాబు, మల్లారెడ్డి, చిటమట రమేష్, యాకూబ్, ప్రసాద్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.







## ఉద్యమకారుల ఫోరం కో కన్వీనర్ గా గణేష్



శాయంపేట, డిసెంబర్ 6, ( సూర్య న్యూస్ ) : ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల ఫోరం కో కన్వీనర్ గా శాయంపేట మండల కేంద్రానికి చెందిన పాడిశెట్టి గణేష్ ను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యమకారుల సంక్షేమం కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.తన యొక్క ఉద్యమ స్ఫూర్తిని, తెలంగాణ ఉద్యమంలో తాను పాల్గొని రాష్ట్ర సాధన కోసం పట్టుదలతో పని చేశానని, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా భయపడకుండా ముందుకు సాగానని అన్నారు. తన యొక్క ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, జ్యోతి రెడ్డి లు నన్ను కో కన్వీనర్ గా నియమించారని ఈ సందర్భంగా సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందగిరి రజనీకాంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రవీందర్, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రమేష్, మీడియా ఇన్చార్జ్ అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు మెను ప్రకారం

# నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



డోర్నకల్ డిసెంబర్ 06: మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు ఆదేశించారు.డోర్నకల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాలికలు,కేజీవిబీ లను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్,స్కూల్ లో పరిసరాలు డైనింగ్ హాల్, వంటగది,తరగతి గదులు, మరుగుదొడ్లు,స్టడీ రూమ్స్, లైబ్రరీ,క్రీడా మైదానం, పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు, వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నిత్యవసర వస్తువులను జాగ్రత్తగా భద్రపరచాలని,వసతి గృహంలో నిరంతరం విద్యుత్తు సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టాకు వివరాల రిజిస్టర్, ఉపాధ్యాయులు,విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.విద్యార్థుల యొక్క ఆరోగ్య,మానసిక పరిస్థితులను గమనిస్తూ ఉండాలని,షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. హాస్టల్లో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫుడ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రత్యేక అధికారులు నిత్యం వసతి గృహాలను, అన్ని విద్యాసంస్థలను తనిఖీలు చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం,విద్యలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



# దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్6,మేజర్ న్యూస్(సూర్య): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అలాగే దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అంబేద్కర్ సంఘాలు, ఎమ్మార్పీఎస్ సంఘాలు దళిత రత్న అవార్డు గ్రహీతలు రాష్ట దళిత నాయకుడు కలకోల యాదగిరిని అదేవిధంగా స్థానిక ఎస్సీ కాలనికి చెందిన రడపాక ఆరోగ్యంలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ అందించిన స్పూర్తితో యాదగిరి,ఆరోగ్యం లు దళితుల ఆత్మ గౌరవాన్ని కాపాడు టకు పోరాటం చేయడం జరిగిందన్నారు.వారికి దళిత రత్న అవార్డు రావడం గర్వకారణమన్నారు. కలకోల యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి గా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు, బహుజనులకు రాజ్యాధికారం దక్కిందన్నారు. అదేవిధంగా ఆయన స్త్రీల హక్కుల కొరకు ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి,మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,జిల్లా నాయకులు గుర్రం శంకర్, కుంభం కుమారస్వామి, గోవింద్ అశోక్,గుర్రం చిట్టిబాబు, యూత్ నాయకులు గుండె మల్లేశం,ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

### చిత్రపటానికి పూలమాలలు ప్రముఖుల నివాళులు



ఆత్మకూర్, డిసెంబర్ 06, (సూర్య న్యూస్): విశ్వ రత్న, విశ్వతేజస్సు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం భాష బోయిన సాగర్ ఆత్మకూరు మాజీ రైతు కోఆర్డినేటర్, పెరుమాండ్ల శ్రీనివాస్ అంబేద్కర్ వాది బహుజన ఉద్యమకారులు, పాండవుల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాష బోయిన సాగర్ మాట్లాడుతూ 'బాబాసాహెబ్ జీవిత చరిత్రను బాబాసాహెబ్ రాసిన రచనలను అందరూ చదవాలని' సూచించారు. పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 'బాబాసాహెబ్ సూచన ప్రకారం చరిత్ర తెలియని వారు చరిత్ర సృష్టించలేరు' అన్నారు. ఈ దేశంలో అవినీతి, లంచగొండితనం ,నిరుద్యోగం ,పేదరికం మొదలగునవి పోవాలంటే రాజ్యాధికారం దిశ గా ప్రతి మనిషి పయనించాలని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో విద్యావంతులు తణుగుల ప్రభాకర్ ,ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ నాగేల్లి సామేలు, బోల రాజు మరియూ కొలగాని కిరణ్ ప్రైవేటు టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



చిట్యాల, డిసెంబర్ 6 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రమేష్, అంబేద్కర్ యువజన సంఘం, ధర్మ సమాజ్ పార్టీ ల ఆధ్వర్యంలో వేరు వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అంబేద్కర్ యూనివర్సిటీ రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య, ధర్మసమాజ్ పార్టీ నాయకులు పుల్ల అశోక్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేనివని, అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన ఆ మహానీయుని ఆలోచనలు ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి నేటి యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొంరయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, నేరెళ్ల సమ్మయ్య,అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు బొట్ల ఆనందం, గురంకుంట్ల కిరణ్, గుర్రపు తిరుపతి, కనకం తిరుపతి, దాసారపు నరేష్, పాముకుంట్ల చందర్, చిలపాక నాగరాజు, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్ నాగారంకు బస్సు డిపో మంజూరు చేయడం శుభపరిణామం

### కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి డిసెంబర్ 06మేజర్ న్యూస్ సూర్య: ఏజెన్సీ ప్రాంతంలోని ఏటూరు నాగారంకు బస్సు డిపో మంజూరు చేయడం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో ఎటూర్నాగారంకు బస్సు డిపో మంజూరు అయిందని కొన్ని కారణాలవల్ల తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిపో పై తెరాస ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత మంత్రి సీతక్క,సీఎం రేవంత్ రెడ్డి ఏటూరు నగరానికి బస్ డిపో మంజూరు చేయడం శుభ పరిణామం.ఏజెన్సీ ప్రజలు రవాణా కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని డిపో మంజూరు తో సులభంగా ప్రయాణం చేయొచ్చని అంతేకాకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహద పడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో ఏజెన్సీ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని ఈ డిపో ఏర్పాటుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, చతిస్గడ్, మధ్యప్రదేశ్,ఒరిస్సా మహారాష్ట రాష్ట్రాలకు సెంటర్ గా ఉన్న ఎటునాగరం మండలానికి డిపో ఏర్పాటు చేయడం ఒక కీలకమైలురాయి . ఏజెన్సీ గ్రామాలకు ఎంతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని సీఎం రేవంత్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### వేమునూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం , డిసెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేము నూరి ప్రభాకర్ రెడ్డి. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నేటి యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి లక్షలాది జీవితాల్లో అర్థవంతమైన మార్పును తీసుకువచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, కామిడీ వెంకటరెడ్డి, కొట్టె ప్రభాకర్, మాజీ సర్పంచులు రఘువీర్, రఘురాం నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ గౌడ్, శకుంతల, ఎనగంటి తిరుపతిరెడ్డి, మంత్రి నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కాటారం, డిసెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి పూలమాల చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంతెన చిరంజీవి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మంతెన శ్రావణ్, శ్రీనివాస్, సాయి తేజ, పాల్గొన్నారు.

# స్వీయ రక్షణకు కరాటే అవసరం

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ**

**చట్టాలు ఎన్ని ఉన్న మహిళల పై దాడులు ఆగడం లేదు**

**విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ కోసం శిక్షణ అవసరం**

**అన్ని ప్రభుత్వ పాఠశాల లో కరాటే శిక్షణ కు కార్యాచరణ**

**బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాల లో కలెక్టర్ తో కలిసి కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్6 మేజర్ న్యూస్(సూర్య): ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం బాల బాలికలకు కరాటే విద్య అవసరమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.శుక్రవారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షన్ ద్వారా బాలికల కొరకు ఏర్పాటు చేసిన స్వీయ రక్షణ శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చట్టాలు ఎన్ని తెస్తున్న షీ టీం లను నియమిస్తున్న



బాలికలు,యువతుల, మహిళల పై దాడులు ఆగడం లేదని,ఇలాంటి పరిస్థితుల నుంచి తమకు తాము రక్షించేందుకు మార్షల్ ఆరట్స్ లో శిక్షణ



ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలికలపై జరుగుతున్న ఆకృత్యాలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని,బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు,విపత్కర పరిస్థితుల్లో కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. బాలికలకు విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ విద్యలు నేర్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ కల్పించుటకు జిల్లా కలెక్టర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కు ధీటుగా నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని,అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులందరికి ఒకే చోట నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో20 నుండి 25 ఎకరాల విశాలమైన స్థలంలోయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయుటకు ఇటీవల శంకుస్థాపక




చేశామన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి తెలిపారు. మహిళల ప్రాతినిధ్యం పెరుగుతున్న నేపథ్యంలో బాలికలను ఉన్నత విద్యలు చదివించాలని తల్లిదండ్రులను కోరారు.కౌమార దశలో ఉన్న బాలికలకు జీవిత నైపుణ్య విద్య మరియు ఇతర ఆరోగ్య సమస్యల పరిష్కారానికి స్నేహ క్లబ్ లు తోడ్పాటు అందింస్తాయని మంత్రి అన్నారు.తెలంగాణ ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న పాలన విజయవత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన విజేతలకు మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేసి,వారిలో ఆత్మస్థైర్యం నింపేలా ప్రోత్సహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కరాటే కాంపిటీషన్లో గెలుపొందిన వారికి మంత్రి కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,స్థానిక కార్పొరేటర్ ఉమా దామోదర్,జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## అంబేద్కర్ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం



శాయంపేట, డిసెంబర్ 6, ( సూర్య న్యూస్) : శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని కోరుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు బహుజన సంక్షేమ సంఘం ( బిఎస్ఎస్ ) ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మొగ్గం సుమన్ మాట్లాడుతూ శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో బహుజన సంక్షేమ సంఘ అధ్యక్షులు మొగ్గం సుమన్ నాయకులు సుధాకర్ లు ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

---

## ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం

**పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే**

**ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సర్వే**

**నేటి నుండి సర్వే ప్రారంభం కావాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, డిసెంబర్ 06 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇల్లు పథకం ఒకటని, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ సెక్రటరీ లకు అవగాహన కల్పించారు .మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును



ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ౕ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం



సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల కు సంబందించిన వివరాలను సర్వే సందర్భంగా పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలని పక్కాగా సేకరించాలన్నారు .ఇల్లు లేని నిరుపేద లకు ఇల్లు అందించాలన్న ప్రభుత్వ ధ్యేయనికి అనుగుణంగాప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి షా, డీపీవో స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



గీసుగొండ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)మాజీ మంత్రి హరీష్ రావ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్ట్ కు నిరసనగా ట్యాంక్ బండ్ వద్ద నున్న బాబాసాహెబ్ అంబేద్కర్ దగ్గర బి.ఆర్.ఎస్ ఇచ్చిన ధర్నా పిలుపు మేరకు ధర్నాకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారని మనుగొండ మాజీ సర్పంచ్ నమిండ్ల రమ రాజు,గీసుగొండ మండల బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు సిరిసే శ్రీకాంత్, దళితబంధు సాధనసమితి మండల అధ్యక్షులు కోట ప్రమోద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులను,బి .ఆర్.ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలు,అక్రమ అరెస్టులు చేపిస్తుందని ఆరోపించారు.

## పిల్లల పౌష్టికారంపై దృష్టి పెట్టాలి

### జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య



చిట్యాల, డిసెంబర్ 6 మేజర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారంపై టీచర్లు దృష్టి పెట్టాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, బాలమృతం సకాలంలో అందించాలన్నారు. ఆరోగ్యం పౌష్టికాహారంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు, చిన్నారులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి, అందించిన సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల ఆరోగ్యం, వారి మౌలిక అవసరాలపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. చిన్నారులతో స్నేహ పూర్వకంగా గడిపి వారితో భోజనం చేశారు. ఆయన వెంట ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద అంగన్ వాడి సిబ్బంది భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## చల్పాకలో పెసా గ్రామ సభ, సీఎం గిరివికాస బోర్లు కల్పించాలని

## గుడుంబా, బెల్ట్ మద్యం షాపులను రద్దు చేయాలనీ ఏకగ్రీవ తీర్మానం



### కొమురం ప్రభాకర్ పెస కోఆర్డినేట

ఏటూరునాగారం.డిసెంబర్ 6.మేజర్ న్యూస్ సూర్య: గిరిజనులకు రెండు పంటలు పండించుటకు గిరివికాస పథకం ద్వారా బోర్లు వేయాలని పెస గ్రామ సభ చల్పకలో ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. శుక్రవారం రోజున రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేత్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చల్పాక లో పెసా గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇట్టి గ్రామ సభకు కుల ఆచార సాంప్రదాయ గ్రామ పెద్ద సభధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ, 73, 74 రాజ్యాంగ సవరణ పెసా చట్టం ద్వారా హక్కులు చట్టాలు మరియు సంప్రదయాలను కాపాడుకోవచన్నారు. అనంతరం ఎజెండా అంశాలు - తీర్మనాలు గిరివికాస బోర్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, త్రీ - పేస్ కరెంట్ మంజూరు చేయాలనీ. నిరుపేద గిరిజన





కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని. ఎస్టి కమ్యూనిటీ హల్, సాగు భూమాలకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఇవ్వాలని. చల్పాక పెద్ద చెరువును మరమ్మతు చేసి, జంపన్న వాగు పై లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఉమ్మడి పంచాయతీ పరిధిలోని 6 చెరువులకు నీటిని పంపింగ్ చేయాలన్నారు. . గుడుంబా, బెల్ట్ మద్యం షాపులను రద్దు చేయాలన్నారు. మొత్తము 20 రకాల అంశాలను ఏజెండా గా తీసుకొని ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చింత రమేష్,, బుచ్చిమల్లు ఇరిగేషన్, పంచాయతీ కార్యదర్శి సందీప్, పెసా ఉపాధ్యక్ష కార్యదర్శి తాటి విజయ్ కుమార్, చాట్ల వేణుగోపాల్ మొబిలైజర్ వాసం రాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంకు,ఎమ్మెల్యే రేవూరికి కృతజ్ఞతలు

### జున్న రమేష్ - భూ నిర్వసితుడు, కుంటపల్లి గ్రామం



గీసుగొండ(సంగెం)డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో భూములు కోల్పోయి, తమకు న్యాయం జరగడం కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని కుంటపల్లి గ్రామానికి చెందిన భూ నిర్వాసితుడు జున్న రమేష్ తెలిపారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవతో తమకు ఇండ్ల పట్టాలు,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేడు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు కు మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని, రైతులు,నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



వర్ధన్నపేట,06డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): అనారోగ్యం కారణంగా బాధపడుతూ మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ లు పరామర్శించారు. శుక్రవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 10వ వార్డుకు కు చెందిన కొండేటి భాస్కర్ అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి భౌతిక కాయం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ తుమ్మల రవీందర్,నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్,ఎండీ అన్వర్,పాలకుర్తి సారంగపాణి, కొండేటి బాలకృష్ణ,తుమ్మల రమేష్ బాబు,ఐత సుధాకర్,దుబ్బాక శివ కుమార్,తుమ్మల కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## లక్నవరం తైబందీ ఖరారు..

### 4150 ఎకరాల సాగుకు తీర్మానం



గోవిందరావుపేట, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్ సూర్య): లక్నవరం చెరువు యాసంగి తైబందినీ అధికారులు రైతులు శుక్రవారం ఖరారు చేశారు. గోవిందరావుపేట రైతువేదికలో లక్నవరం యాసంగి సాగు గురించి తైబంది సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యాసంగి సాగుకు గాను శ్రీరాం పతి, నర్సింహుల కాలువలకు నీరు ఇవ్వడానికి తీర్మానించడం జరిగింది. మొత్తంగా 4150 ఎకరాలకు నీరు ఇవ్వడానికి తైబంది సమావేశంలో తీర్మానం జరిగింది. అలాగే కాలువల మీద మోటార్ల ద్వారా అక్రమ సాగు నిషిద్ధం మనీ, అలా మోటర్ల ద్వారా అక్రమ సాగు చేస్తే అట్టి మోటార్లను సీజ్ చేయడంతో పాటు కేసులు కూడా పెట్టబడును అని ప్రకటించడం జరిగింది. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె నారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిదిరాల శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ఏఈ లు క్రాంతి కుమార్, ఉపేందర్ రెడ్డి, అర్షద్, దీపక్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

### తహసిల్దార్ కే విజయలక్ష్మి

### ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లయ్య

టేకుమట్ల డిసెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని,టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం టేకుమట్ల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ టీఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిపుల్ల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,రాజ్యాంగ






నిర్మాతగా ప్రపంచ మేధావులు ఆయనను కొనియాడాలని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రాజ్యాంగాన్ని నిర్మించి భారత్ దేశానికి అందించారని, ఆయనను అందుకే ప్రపంచ మేధావి అని కొనియాడారు అని వారన్నారు.దేశవ్యాప్తంగారాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరుగుతున్నాయని ప్రపంచ దేశాలు కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని,వారన్నారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం పరిపాలన కొనసాగుతుందని ఆయన ఆశయాలు, ఆలోచనలు యువతతూచా తప్పకుండా కొనసాగించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఎస్ఐ జి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుకోటగిరి సతీష్ గౌడ్,జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వీవర్స్ సెల్ జిల్లా నాయకులు ఆడేపు సంపత్, యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారేపల్లి కొమురయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య, మండల నాయకులు గాదం దామోదర్, శాస్త్రాల కిరణ్, కొలుగురు సదానందం, రేణి కుంట్ల రాము, కోల్గూరి పెద్దసారయ్య, మచ్చ శ్రీకాంత్, మచ్చ సారయ్య, మచ్చసర్వోత్తమ్, గౌడ సంఘం మండల నాయకులు పెసరు ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.2

## అంబేద్కర్ కు నివాళులర్పించిన మంత్రి ,కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 0 6, మేజర్ న్యూస్ సూర్య: బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం 38 వ డివిజన్ పడమర కోటలో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు పూల మాల లు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బైర బోయిన ఉమ దామోదర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పర్వతగిరి (డిసెంబర్ 6 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని జే ఆర్ ఆర్ గార్డెన్ లో పర్వతగిరి మండలానికి చెందిన మాంకాళి రామస్వామి అన్న కుమారుడు మాంకాళి సదానందం కూతురు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్. వారితోపాటు సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, దారం పూర్ణచందర్, చింతకుంట్ల మల్లికార్జున్, వివాహానికిహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### ఉసిల్ల కుమార్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు

వరంగల్ ప్రతినిధి డిసెంబర్6 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ రంగశాయిపేట జంక్షన్ లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉసిల్ల కుమార్.ఈ సందర్భంగా ఉసిల కుమార్ మాట్లాడుతూ సమాజంలో దోపిడీకి, అన్యాయాలకు బలైపోతున్న అట్టడుగువర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రూపశిల్పియే కాకుండా దళిత సామాజిక కుటుంబం నుంచి వచ్చి భారత రాజకీయాల్లో అత్యంత ప్రధాన నాయకునిగా ఎదిగారని తెలిపారు.అంబేద్కర్ విలువల కోసం మనం నిత్యం శ్రమించాలని సూచించారు.1956 లో కన్నుమూసినప్పటికీ ఆయన భావజాలం,ఆలోచనలకు దక్కిన గుర్తింపు ఏళ్లకొలది పెరుగుతూనే ఉందని చెప్పారు.ముఖ్యంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్కు నివాళి అర్పించడం ద్వారా మనకు మనం గౌరవించుకుంటున్నామని




అన్నారు.ఈ కార్యక్రమంలో మన్నే కరుణాకర్,కారు శ్రీ పాల్ స్వామి, శ్రీను,యాకూబ్,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంపల్లి, అప్పయ్య పల్లి గ్రామాల్లో కళాజాత

### ప్రభుత్వ పథకాలపై ప్రచారం

గణపురం రూరల్, డిసెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి అప్పయ్య పల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ప్రజా కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిపిఆర్ఓ శ్రీనివాస్ ఆదేశాలతో ప్రభుత్వ పథకాలను ఈ సందర్భంగా బృందం సభ్యులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మైస ఎర్రన్న దుప్పటి రవి మంకాల యాకూబ్ ఎండి ఖలీల్ పాషా కొండపర్తి స్వప్నకంచర్ల శ్యామలబండారి అనిత గడ్డం రజిత ఏనుగు తల మౌనిక తదితర కళాకారుల బృందం పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో హొంగార్డ్ రైసింగ్ డే వేడుకలు






మహబూబాబాద్,డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం హొంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ పాల్గొని కేక్ కట్ చేసి హొంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హొంగార్డులు స్వతంత్ర భారతదేశంలో స్వచ్ఛంద సంస్థగా 1946 డిసెంబర్ 6వ తేదీన ఏర్పాటు చేసింది భారత ప్రభుత్వం. కావున ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన హొంగార్డు రైజింగ్ డే గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా హొంగార్డులు సమయానసారంగా విధులకు హాజరవుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా పనిచేస్తున్నారని తెలిపారు. అన్ని క్లిష్టతరమైన బందోబస్తులు, శాంతి భద్రతల పరిరక్షణలో నిర్వహించే పోలీసుల అన్ని విభాగాల్లో హొంగార్డుల సైతం తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా పాటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, ఆర్.ఐ(హొమ్ గార్డ్) భాస్కర్, ఆర్.ఐ(వెల్ఫేర్) నాగేశ్వరావు, హొమ్ గార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలు





మహబూబాబాద్,డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 11, 12 తేదీలలో మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలు కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల నిర్వహణపై శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ లెవల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కబడ్డీ కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడాకారులు ఈనెల 11, 12 తేదీలలో ఉదయం 9 గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని అలాగే పట్టణానికి చెందిన వ్యాపారస్తులు ఈ యొక్క క్రీడా పోటీలకు స్పాన్సర్ చేయదలచిన వారు చైర్మన్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్ , ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, టౌన్ ఎస్సై విజయ్ కుమార్, మున్సిపల్ డి ఇ ఉపేందర్, ఫిజికల్ డైరెక్టర్ చాంప్లా నాయక్, ఎస్జీఎఫ్ మండల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (పి.ఇ.టీ) పద్మావతి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, డీఎస్ఏ బాస్కెట్ బాల్ కోచ్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం




మరిపెడ,డిసెంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య):ప్రపంచ వికలాంగుల దినోత్సవం మరిపెడ భవిత కేంద్రంలో ప్రత్యేక కౌన్సిలింగ్ మండల వనరుల ఆధ్వర్యంలో స్పెషల్ ఎడ్యుకేటర్స్ త్రివేణి, చంద్రశేఖర్,సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరిపెడ ఎంఈఓ జి.అనిత దేవి హాజరై ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మనోధైర్యాన్ని అందించాలన్నారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు తల్లిదండ్రులు తోబుట్టువులు సహచరులు బంధువులు అండగా ఉండాలని సమాజం వారికి వెన్ను దున్నుగా ఉండే వారిలో ఉన్న ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని వీరు మన అందరికన్నా ఎక్కువ మనోబలాన్ని కలిగి ఉంటారని సమాజం కూడా వీరిని అత్యంత శక్తివంతులుగా చూడాలన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులు దేనికి జంకకుండా చదువులను కొనసాగించేలా చూడాలన్నారు.

అనంతరం ఫిజియోథెరపిస్ట్ నిశాంత్ మాట్లాడుతూ కొంతమంది పిల్లలకు రియా,తిరుపతి బర్డ్ హాస్పిటల్ లో ఆపరేషన్ జరిగిన తర్వాత విద్యార్థులు శారీరక సామర్థ్యం మెరుగైందని వారికి ఇంకా కొన్ని ఆపరేషన్లు అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు ఆటల,పాటల, మాటల పోటీలు నిర్వహించే బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు రామచంద్రు,విద్యార్థులు లక్ష్మణ్,ధనుష్, శిరీష,పావని, నవీన్,గౌతమ్,దీక్షిత్,రక్షిత్, చిన్ని,పింకీ,నరేష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

### కె వి వి ఎస్ అధ్యక్షులు వెర్పులమహేష్ ఆధ్వర్యం లో



తొర్రూర్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిమన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనగారిన ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారు ఆయన మనకు అందించిన రాజ్యాంగం ద్వారా మన హక్కులను కాపాడుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ఉపేందర్, నాగరాజు కృష్ణ,బాలాజీ రాజు, ప్రశాంత్, వెంకటేష్ యాకూబ్ మధు అనిల్ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి



మహబూబాబాద్,డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ను శిక్షణ లో భాగంగా జిల్లాకు వచ్చిన 7 మంది ప్రొబిషనరీ ఎస్ఐలు, కే.రవికుమార్, ఎస్.కె. ఖాదర్ పాషా, పి.నరేష్, ఎం. శివ రామ కృష్ణ, మైబూభి, అంజమ్మ, మౌనిక లు శుక్రవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగాహఎస్పీ మాట్లాడుతూ ప్రొబిషనరీ ఎస్ఐలకు ఒక నెల రోజుల శిక్షణ గురించి మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని,హనీతి నిజాయితీగా విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కుహొ మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించ వద్దన్నారు.హఅలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రత్యక్ష తరగతులు ప్రారంభం

మహబూబాబాద్,డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ బి.ఏ, బి.కామ్, బి.ఎస్సి,ల మొదటి, మూడు, ఐదు సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులకు తరగతుల షెడ్యూల్ ను విశ్వవిద్యాలయం విద్యార్థి సేవల విభాగంహవిడుదల చేశారు. ఈ మేరకు ఎన్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్, అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ బి.హతిరాం మాట్లాడుతూ తరగతులు డిసెంబర్ 8హనుండిహప్రతి ఆదివారం ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30 వరకు అధ్యయన కేంద్రం నందు నిర్వహించడం జరుగుతుందని, కావున విద్యార్థులు తరగతులకు హాజరు కావాల్సిందిగా తెలిపారు. ఇతర సమాచారం కొరకు, 7382929705 మహబూబాబాద్ నందు సంప్రదించగలరని తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలను కలిసికట్టుగా సాధిద్దాం

**మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు**
**బడుగు బలహీన వర్గాలఅభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్**
**మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్**
**ఘనంగాఅంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు**

నెల్లికుదురు డిసెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ఆశయాలను కలిసికట్టుగా సాధిద్దామని కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ లుకలిసిమాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీఅణగారిన వర్గాలఅభ్యున్నతి కోసంఅలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనికొనియాడారు. రాజ్యాంగ ఆశయ సాధన కోసం,హక్కుల కోసంఅంబేద్కర్ రాసిన రాజ్యాంగ సూచనలలోబహుజనులు కలిసికట్టుగా పోరాడుదాం అనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులుబాలాజీ నాయక్,పట్నం శెట్టినాగరాజు, కుమ్మరి కుంట్ల మౌనేందర్,దండెంపల్లి సైదులు,జంగా వంశీ యాదవ్,దాసరి ప్రకాష్,టిఆర్ఎస్ నాయకులుదండెంపల్లి వెంకటసాయిలు,వివేక్,బీసీ రాజ్యాధికారసమితి మండల అధ్యక్షులువారిపెల్లిఉప్పలయ్య,సిపిఐ సిపిఎం నాయకులుతిలక్,బాబు గౌడ్,ఆలకుంట్ల సాయిలు,యాదవ్ సంగంమండల అధ్యక్షులుబొల్లు లింగమూర్తి,ఆకుల కొమురవెల్లి,సట్ల యాదయ్య తదితరులు ఉన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



మరిపెడ,డిసెంబర్ 06,మేజర్ న్యూస్(సూర్య):ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు వెంకటేష్,స్థానిక వార్డ్ కౌన్సిలర్ పరశురాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు మరువలేనివని, సబ్బండ వర్గాలకు ఆదర్శమని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయ సాధనలో యువత ముందుకు వెళుతూ విజయాలు సాధించాలని వారు కన్న కలలను సహకారం చేసే దిశలో ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ కార్యదర్శి ఎడెల్లి అశోక్, కోశాధికారి ఇరుగు హరీష్, కమిటీ సభ్యులు భాసిపంగు మల్సూర్,భాసిపంగు సాయిరాం,మట్టి జగదీష్, యువకులు ఎడెల్లి సైదులు, భాషిపంగు వెంకటేశ్వర్లు, ఎడెల్లి వెంకటేష్,బాషిపంగు శివ,భాషిపంగు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## కాజీపేట చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



కాజీపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని కాజిపేట్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలోనే అణగారిన ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ బహుజనులకు రాజ్యాధికార దిశగా ఎంతో కృషి చేసినడని అంబేద్కర్ ఆశయం బానిసలుగా బతకవద్దని పాలకులుగా బతకాలని మనకు రాజ్యాంగము ద్వారా హక్కులు కల్పించినారని. అయినా గాని మన హక్కులను ప్రభుత్వలు కాలారాస్తున్నాయని ఇకనైనా మనం అంబేద్కర్ ఆలోచన విధానాలను పాటించుతూ రాజ్యాధికారం దిశగా ప్రభుత్వలను ఎన్నుకోవాలని తెలియజేసినారు అలాగే కాజీపేట పట్టణంలోని స్ట్రీట్ వెండర్స్ దుకాలను కాలిచేపిస్తున్న అధికారులు అదికార పార్టీ నాయకులు వెంటనే స్ట్రీట్ వెండర్స్ కు జీవన ఉపాధి కల్పించాలని బి ఆర్ ఎస్ డిమాండ్ చేస్తున్నారని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుంచు కృష్ణ, 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, ఎండీ ఆఫ్జల్, శిరుమళ్ళ దశరథం, పాలడుగుల రామస్వామి, బరిగేల వినయ్, దువ్వ నరేష్, కోంద్ర శంకర్, గబ్బెట కరుణ్, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్, మండల సుబ్బు, సుంచు రఘురం, మాచర్ల ప్రభాకర్, బస్వా యాదగిరి, సర్వర్, తండమళ్ళ వేణు, గాజుల విజయ్, కుమ్మరి రాజ్ కుమార్, అయ్యాల దానం, మంద రాజ్ కుమార్, మంద శ్రీనివాస్, నల్ల వెంకటస్వామి, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడు అంబేద్కర్

**స్వేచ్ఛ సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు**
**సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలనకై పరితపించిన నాయకుడు**
**అవమానాలు, అసమానతలు లేని సమాజం కోసం కలలు కన్న స్వాప్నికుడు అంబేద్కర్**
**అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోవడమే ఆయనకు నిజమైన నివాళి**
**సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**



బయ్యారం డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ నగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు అనంతరం. బయ్యారం గంధం పల్లి మెయిన్ రోడ్డులోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడని ఆయన చేసిన ఎనలేని కృషి వలన నేడు సమాజంలో అంటరానితనం అసమానతలు లేకుండా అన్నీ వర్గాల ప్రజలు కలిసి జీవిస్తున్నారంటే దానికి ముఖ్య కారణం అంబేద్కర్ చేసిన పోరాట పాలితమేనని ఆయన కొనియాడారు. దేశంలో కొన్ని వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం లేక అనేక ఇబ్బందులు పడుతుంటే వారి పక్షాన గోంతేత్తి ఎన్నో సామాజిక ఉద్యమాల్ని చేపట్టి సమాజంలో ప్రజలందరూ సమానమేనని సమజ రూపు రేఖలను మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని వారన్నారు. సమాజంలో మనుషులకు మధ్య అవమానాలు అసమాతలు లేకుండా స్త్రీ పురుష బేధాలు లేకుండా మనుషులందరూ ఒక్కటేనని ఒకటిగా జీవించాలని కలలు కన్న స్వప్నికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి అంబేద్కర్ మనం ఇచ్చే నిజమైన నివాళి ఏంటంటే ఆయన కలలు కన్నా ఆశయాలను ముందుకు తీసుకపోవడమే మనమిచ్చే ఘనమైన నివాళులలని వారి పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నాగమ్మ నర్సయ్య,మాజీ వార్డ్ మెంబెర్ జినక రేణుక లక్ష్మణ్,ఎమ్మార్పీఎస్ నాయకులు గంట శ్రీనివాస్ మాదిగ, సోమవరపు రవి మాదిగ, మందుల గణేష్ మాదిగ,పుల్లూరి బాలరాజు, సుధాకర్, తుడుం రాజేష్ మాదిగ, పోతురాజు రాజశేఖర్ మాదిగ,పోతురాజు అలెగ్జాండర్,కందిపాటి నాగరాజు, మబ్బు ప్రశాంత్, నెమలి రఘు,కందిపాటి సురేష్ మాదిగ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, %×చీఖజ% కార్యదర్శి బరిగల ఉపేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంద నాగరాజు, నాయకులు వీరబోయిన సంపత్, చెరుకుపల్లి రవి, తమ్మిశెట్టి వెంకటపతి, పగడాల శ్రీను,నందిపాటి సురేష్, బిసి సంఘం నాయకులు కొత్త వీనయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు..

# వరంగల్ పశ్చిమ లోని వడ్డేపల్లి లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



హనుమకొండ డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధి లోని 60 వ డివిజన్ వడ్డెపల్లిలో శుక్రవారం దాదాపు 6 43 కోట్ల రూపాయ లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర్ మేయర్ గుండు సుధారాణి.రూ. కోటి నలభై మూడు లక్షల తో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం, ఐదు కోట్ల నిధుల తో డివిజన్ అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఒకే రోజు దాదాపు ఆరు కోట్ల నిధుల తో అభివృద్ధి పనులను చేపట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యాకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన శివునిపల్లి విద్యార్థులు




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్6,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విద్యార్థిని, విద్యార్థులు గత నెల 29 వ తేదీన వరంగల్ లోని ఓసిటీ క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల విభాగం క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో బాలుర విభాగంలో నర్సింగ సాత్విక్ 9వ తరగతి , బాలికల విభాగంలో బానోతు మని 10 వ తరగతి విద్యార్థినిలు ఉన్నారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈనెల7నుండి10వ తేదీవరకు నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ పాఠశాలలో జరుగుతాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాధిక, పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు జొన్నల రాజేశ్వర్, యంజాల ప్రభాకర్ , నాగబండి వెంకటరామ నరసయ్య, ఇతర సభ్యులు , క్రీడా ప్రోత్సాహకులు ఎండి దస్తగిరి అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడలలో మంచి ప్రతిభను, క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి జాతీయ స్థాయికి పోటీలకు ఎంపిక కావాలని, పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి



కాజీపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం లోని విద్య నగర్ లో జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 68వ మహా పరినిర్వాణ దినోత్సవం సందర్భంగా మాల మహానాడు అర్బన్ జిల్లా అధ్యక్షులు బొడ్డు గిరిబాబు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తారీకు 1891లో జన్మించిన మహా పురుషుడు భీమ్ రావు అంబేద్కర్ 1956 లో డిసెంబర్ 6న మహాపరినిర్వాణ%శీ% అయ్యారు. బ్రాహ్మణీయ దోపిడీ వర్గ శాస్త్రానికి విరుగుడుగా పీడిత వర్గ విముక్తి తప్ప తత్వ శాస్త్రాన్ని రూపొందించాడు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (%ఖజ=%) స్మరించుకున్నారు. గతాన్ని మరిచిన వారు గతాన్ని జ్ఞాప్తికి తెచ్చుకోవాల్సి వస్తుంది. కానీ, చరిత్రను మరచిన వారు చరిత్రను సృష్టించాలి అనేవారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా, సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని గిరిబాబు కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని తెలిపారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జయంతి వర్ధంతులను ఘనంగా నిర్వహించాలని వారన్నారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గూడెపు కుమారస్వామి, ఉపాధ్యక్షులు కాసు ఇన్నారెడ్డి, జనార్ధన్, ప్రధాన కార్యదర్శి మగ్గిడి యాదగిరి, గూడెపు సారయ్య, నరసింగరావు, ఎర్రబాబు, చంద్రమౌళి, బొడ్డు త్రయాన్స్ కౌశిక్, హన్సిక త్రయంషి, తలగంపల మృతిక రామ్ తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ గా పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఎన్నిక



కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ గా పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా చరణ్ గౌడ్ మాట్లాడుతూ.. 14 ఆగష్టు 2024 నుండి 14 సెప్టెంబర్ 2024 వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో నా విజయం కంటే కూడా యువజన కాంగ్రెస్ సభ్యత్వాలు గతంలో కంటే కూడా ప్రస్తుత ఎన్నికల్లో రెట్టింపు చేసే విధంగా కృషిచేశానని తెలిపారు. అలాగే ఈ యొక్క గౌరవ ప్రధమైన రాష్ట్ర ఐ వై సి సెక్రటరీ పదవి తనకి మరింత భాద్యతని పెంచిందని, భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతి యువకులకి ఎలాంటి సమస్యలు ఉన్న వారికి పెద్ద అన్న లాగ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, అలాగే భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. తన ఎన్నికకి సహకరించిన శాసన మండలి సభ్యుడు బల్మూరి వెంకట్ కు,స్థానిక లోకసభ సభ్యులు పోరిక బలరాం నాయక్, స్టానిక శాసనసభ్యులు మురళి నాయక్ కు చరణ్ గౌడ్ ధన్యవాదములు తెలిపారు. తన ఎన్నికకి సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్తకి, ఎన్ ఎస్ యు ఐ నాయకులకు, తదితర నాయకులకి పేరు పేరున ధన్యవాదములు తెలిపి వారికి ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని చరణ్ గౌడ్ తెలిపారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



గూడూరు డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ): శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మండలంలోని పొనుగోడు గ్రామపంచాయతీ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మానుకోట జిల్లా జనరల్ సెక్రెటరీ బెజ్జం రమేష్ ,ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్ధని రామయ్య,పొనుగోడు జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎంసురేష్,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ మండల అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ,శ్రీరాముల కొండయ్య,కనుకుల రాములు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తేజో మయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



కాజీపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) భీమ్ రావు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కాజీపేట బాపూజీ నగర్ పోచమ్మ గుడి ఆవరణంలో తేజో మయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బండి విజయకుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి సంఘం సభ్యులు అందరూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పప్పుల గోవర్ధన్, సిహెచ్ కొమ్మలు, కొండ్ర నర్సింగ్ రావు, తండమల్ల వేణు, పట్నం మనోహర్ రావు, మైలారపు శంకర్, కాలేశ్వరపు వెంకటేష్, బండి రామచందర్, పడిదల శేకర్, పార్లపల్లి రాజేష్, జానపట్ల యాదగిరి, బరాబరి ఉప్పల్ రావు, బండారి నర్సింగరావు, బరాబరి కుమార్ స్వామి, అల్వాల అనిల్, ఒగ్గుల భద్రయ్య, బత్తుల సమ్మయ్య, గూడెపు కుమార్ స్వామి, పోతరాజు రాజేశ్వర్, బొబ్బిలి రాజేందర్, గడ్డం వెంకట్ స్వామి, సింగారపు రాజు, బరాబరి శ్రీకాంత్, మరియాల ప్రవీణ్ , కొంగర శీను, పర్శా వెంకట్ రాజు, చెల్లెమల్ల రాజ్ కుమార్, సింగారపు రాజు, గొర్రె ఈశ్వర్, చంద్రమౌళి, దార్ల వెంకటేష్, మరియు పెద్దలు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి



నెల్లికుదురు డిసెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నరసింహుల గూడెంగ్రామానికి చెందిన పెద్దగాని నరసయ్య(41)ప్రమాదవశాత్తు గురువారం సాయంత్రం విద్యుత్ వైరు తగలడంతో షాక్ తగిలిమృతి చెందినట్లుఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుని భార్య ఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ డిసెంబర్06, మేజర్ న్యూస్ (సూర్య)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ జడ్పీ చైర్పర్సన్ లకావత్ ధన్వంతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 6న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని, అంబేడ్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగం లో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణం లో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించారని తెలిపారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వం పరిపాలన దక్షతను చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రజా సంక్షేమానికి పాటుపడాలని హితవు




శాయంపేట, డిసెంబర్ 6, ( సూర్య న్యూస్) : ప్రజా సంక్షేమం పక్క పెట్టి బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయించడమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శివ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడి శెట్టి గణేష్ విమర్శించారు. శుక్రవారం కారణాలు లేకుండా బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలని, ఎలాంటి కారణాలు లేకుండా అధికారం ఉంది కదా అని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పోకడలకు పాల్పడుతుందని అన్నారు. ప్రజా పాలనపై, ప్రజల సంక్షేమం కోసం పనిచేయకుండా బిఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేయడమే పనిగా పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా పరిపాలనపై దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని హితవు పలికారు. మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల చేతుల్లోనే ప్రజాపాలన అంత మొందడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గాజ రాజేందర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్, నాయకులు ఎం డి రాజ్ మహమ్మద్, అరికిల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



కమలాపూర్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని మడలేశ్వర దేవాలయంలో స్వామి వారి విగ్రహం, అమ్మవారి విగ్రహాలను నిన్న రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి మడలేశ్వర ఆలయాన్ని సందర్శించి ధ్వంసమైన స్వామివారి, అమ్మవారి విగ్రహాలను పరిశీలించారు. విగ్రహాలు రెండు శిరచ్ఛేదనం చేయబడి మొత్తం విరగగొట్టినట్లుగా గమనించారు. ఈ సందర్భంగా కట్కూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఇది దొంగల పని కాదని, అలా అగుపడటం లేదని, వేరే ఎవరో అన్యమతస్తులు హిందువులపై కోపంతో వారి మనోభావాలను దెబ్బతీయాలనే దురుద్దేశంతో చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో హిందూ దేవాలయాల పై దాడులు పెరిగిపోయాయని, ఒక్క కమలాపూర్ మండలంలోనే హిందూ దేవాలయాలకు సంబంధించి చాలా సంఘటనలు జరిగాయని అంబాల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ, శనిగరం గ్రామంలో శ్రీరాములవారి పంచలోహ విగ్రహాలు మాయమైన ఘటన, వేణుగోపాల స్వామి ఆలయంలో పట్టు వస్త్రాల అపహరణ లాంటి ఘటనలు చూస్తే కమలాపూర్ మండలంలో పోలీస్ నిఘా వ్యవస్థ విఫలమైందని ప్రజలు భావించే పరిస్థితికి వచ్చిందని విమర్శించారు. ఇన్ని ఘటనలు జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించట్లేదని హిందువుల మనోభావాలను లెక్కచేయట్లేదని అదే ఎన్నికల అప్పుడు మాత్రం హిందువుల ఓట్లు రాబట్టడానికి మాత్రం దేవాలయాలను ఆధునికరిస్తాం, బడ్జెట్లో ఎక్కువ కేటాయింపులు చేస్తాం, నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తాం అని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత మాత్రం హిందువుల మనోభావాలను పరిగణలోకి తీసుకోవట్లేదని ఇదేనా హిందువులపై మీకున్న ప్రేమ అని దుయ్యబట్టారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని హిందువుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలకు తెలియపరచాలని ఆ తీరుగా ప్రకటన చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ భక్తులైన తాండూరు శ్రీనివాస్, బండి పవన్, జును గారి రాజేందర్, తోట జయశంకర్, వరికోలు రాజేందర్, గూడూరు ప్రసాద్, మిట్టపల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

- కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి
-గురువును మించిన దైవం లేరు
- టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు.సిహెచ్ శ్రీనివాస్



కురవి డిసెంబర్ 6మేజర్ న్యూస్ ( సూర్య):ప్రతి విద్యార్థి లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, దానిని చేరుకోవడానికి అంకితభావంతో కృషి చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. కురవి మండలకేంద్రంలోనిసిద్ధార్థ హైస్కూల్ లో శుక్రవారం జరిగిన స్వయంపాలనదినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో బాగంగా 46 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులందరూ వారికి ఇచ్చిన ఉపాధ్యాయ పోస్టు చాలా చక్కగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గురువును మించిన దైవం లేరని, ప్రతి విద్యార్థి ఏ రంగంలో విజయం సాధించినాప్రతి రంగంలోను ముందుకు నడిపే శక్తి గురువు మాత్రమేనని ఆయన అన్నారు. కాలం అత్యంత విలువైనదని, ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఆయనసూచించారు. పదవతరగతి పరీక్ష పలితాల్లో మంచి గ్రేడింగ్ సాదించిన విద్యార్థులకు తన సోదరుడు స్వర్గీయ భాస్కర్ పేరిట మంచి బహుమతులు అందజేస్తానని శ్రీనివాస్ ప్రకటించారు. స్వయంపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా బి రోజా, కరస్పాండెంట్ దడిగల మణికంఠ, డీఈవోగా అంజి, ఎంఈఓగా బి మౌనిక వ్యవహరించారు. ఈ..కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అల్వాల కార్తీక్, కరస్పాండెంట్ అల్వాల ఉమా, ఉపాధ్యాయులు వెంకన్న, జ్యోతి, నవ్య, లక్ష్మి, స్వప్న, రేణుక, మనిషా, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ శివారులోని ఓ వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. శుక్రవారం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం విలేజి శివారులోని ఈదులకుంట కట్ట పక్కనగల పొలాల వద్ద ఓ బావిలో పురుషుడి మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు సమాచారం అందజేశారు. వెంటనే మృతదేహాన్ని సందర్శించి పరిశీలించగా మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని. మృతుడు గుర్తుతెలియని వ్యక్తి అని,కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# కంటాత్మకూర్ లో డాక్టర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు



పరకాల రూరల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్:నడికుడ మండలం కంటాత్మకూర్ గ్రామ అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు బుస్స ప్రవీణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 62వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగాలని రిజర్వేషన్లు అన్ని కులాలకు అందేలా ఐకమత్యంగా ఉండాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాపాడాలని అన్ని కులాల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అల్లం గణేష్



కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కేసముద్రం స్టేషన్ కు చెందిన అల్లం గణేష్ యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అల్లం గణేష్ మాట్లాడుతూ...యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నాపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి కు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ,పోరిక సాయి శంకర్,కంకర అయ్యప్ప రెడ్డి, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు అల్లం గణేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించిన వారందరికీ గణేష్ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు

### డా..బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి-రవిచంద్ర జర్నలిస్టు



కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య):బహుజన భాస్కరుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జర్నలిస్ట్ రవిచంద్ర అన్నారు.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా ఆ వైపు అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు.అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో నేడు ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుతుందంటే దానికి బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని వ్యాఖానించారు.నేటితరం యువకులు,రాజకీయ నాయకులు ఆయన ఆశలను,ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేం దుకు కృషి చేయాలని ఈ సందర్భంగా రవిచంద్ర పిలుపునిచ్చారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు




**యువ చైతన్య యూత్ ప్రధాన కార్యదర్శి గుండె రమేష్**

దేవరుప్పుల డిసెంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామ బస్ స్టాప్ ఆవరణలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సదర్భంగా యువ చైతన్య యూత్ ప్రధాన కార్యదర్శి గుండె రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆమోదయోగ్యమైన రీతిలో రాజ్యాంగాన్ని రచించుటలో కీలక పాత్ర పోషించారని, ఆనాడు సమాజంలోని పలు కులాల వెనుకబాటు తనాన్ని గుర్తించి త్వరితగతిన ఆయా కులాల వెనుకాటు తనాన్ని రూపుమాపేందుకు రాజ్యాంగంలో ప్రత్యేకంగా రిజర్వేషన్లను పొందుపర్చారని అన్నారు. మన దేశానికి ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘణత అంబేద్కర్ కే దక్కుతుందని గుండె రమేష్ పేర్కొన్నారు. దేశమంతా అంబేద్కర్ సేవలను కొనియాడుతోందని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడని ఆ మహానీయుడు తరతరాలకు స్ఫూర్తిదాతగా నిలిచి, దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయడని కొనియాడారు. యువ చైతన్య యూత్ ఉపాధ్యక్షులు చింత పర్శరాములు కోశాధికారి గుండె మహేందర్ సంయుక్త కార్యదర్శి చింత నరేందర్ యూత్ సభ్యులు చింత శేఖర్ పూర్ణచందర్ అరుణ్ సాగర్ జోగు కొమురయ్య తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన మంత్రి కొండా

### అంబేద్కర్ ఈ దేశంలో పుట్టడం మన అదృష్టం

### అంబేద్కర్ రచించిన రాజ్యాంగం

### ఎన్నో సవాళ్ళకు దిక్సూచి

వరంగల్ ప్రతినిధి డిసెంబర్6 మేజర్ న్యూస్(సూర్య)డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ పడమర కోటలో అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి మహోన్నత వ్యక్తి,విద్యావేత్త,మేధావి మన దేశంలో పుట్టి,మనకు ప్రాతినిధ్యం వహించడం మన అదృష్టమని అన్నారు.అంబేద్కర్ లేని భారతదేశాన్ని అసలు ఊహించుకోలేమని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో నెలకొన్న సంక్లిష్టమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆయన రచించిన రాజ్యాంగం దేశం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్ళకు పరిష్కారాన్ని చూపిందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారమైందని మంత్రి సురేఖ అన్నారు.నాటి కాలంలో కులవివక్ష తీవ్ర నిర్బంధాలు కల్పించినా, అంబేద్కర్ పురోగమనాన్ని



ఆపలేకపోయిందని అన్నారు.అదే అంటరానితనం నిర్మూలనకు తన జీవితాంతం ఆయన పోరాడారని మంత్రి గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రాతిపదికగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్రేయోరాజ్య స్థాపనకు అహర్నిషలు శ్రమిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించిన జర్నలిస్ట్ యూనియన్ నేతలు



కొత్తగూడ డిసెంబర్ 06 (మేజర్ న్యూస్ (సూర్య)భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలోని ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) కొత్త గూడ మండల అధ్యక్షులు ఎస్.కె సల్మాన్ పాషా, మండల ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్, తాటి సుదర్శన్, ఉబ్బని శ్రీహరి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 6న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు ఆర్పించడం జరిగిందని, అంబేడ్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి రక్షణ నివాసం భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు.

# ఇనుగుర్తిలో నేటి నుండి సీఎం కప్ ఆటల పోటీలు



ఇనుగుర్తి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల లో నేటి నుండి సీఎం కప్ ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇనుగుర్తి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి యేటా నిర్వహించే సీఎం కప్ ఆటల పోటీల్లో భాగంగా 7వ తారీకు నుండి మొదలయ్యి 8వ తారీకు వరకు జరిగే ఆటల పోటీలకు ఆసక్తిగల గ్రామ యువతి,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.అథ్లెటిక్స్ సబ్ జూనియర్ క్రీడల విభాగానికి 03.01.2011 నుండి 02.01.2013 సంవత్సరం మధ్య వరకు జన్మించి ఉండాలని,జూనియర్ బాలబాలికల విభాగంలో 03.01.2005 నుండి 02.01.2011 వరకు,సీనియర్ ఓపెన్ క్రీడల పోటీలకు 02.01.2005 సంవత్సరం లోపు జన్మించి ఉండాలని అన్నారు.ఫుట్బాల్,కబడ్డీ,ఖో ఖో ఓపెన్ క్రీడలకు పురుషులు మరియు మహిళలు పాల్గొనవచ్చు అని అన్నారు.వెయిట్ లిఫ్టింగ్ క్రీడలకు పురుషుల బరువు 85 కేజీల లోపు,మహిళల బరువు 75 కేజీల లోపు ఉండాలని అన్నారు.వాలీబాల్ క్రీడలకు 02.01.2007 సంవత్సరం తరువాత జన్మించిన బాలబాలికలు మాత్రమే అర్హులని అన్నారు.యోగ పోటీలకు జూనియర్ బాలబాలికల విభాగంలో 31.03.2006 నుండి 30.03.2014 సంవత్సరం మధ్య జన్మించిన వారు,సీనియర్ పురుషులు మరియు మహిళల విభాగంలో 31.03.1996 నుండి 31.03.2006 సంవత్సరం మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని అన్నారు.ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ మధు,ఉపాధ్యాయులు అమ్మా యాకయ్య,పిఈటి ప్రణయ్ కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేసిన ఎంపీడీవో అనిల్ కుమార్





ధర్మసాగర్ డిసెంబర్ 6 (మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండలంలోని మల్లకపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్థానిక ఎంపిడిఓ అనిల్ కుమార్ ఆల్ ఇన్ వన్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులు చదువులయందు రాణించి మంచి ఉత్తీర్ణత శాతాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలిగించొద్దు





## ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల డిసెంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుక్రవారం పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

# రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ 68వ వర్ధంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



శాయంపేట, డిసెంబర్ 6, ( సూర్య న్యూస్) : భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు. దళిత సామాజిక కుటుంబం నుంచి వచ్చి గొప్ప నాయకుడిగా ఎదిగారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ మూడు ద్వారానే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని సోనియా గాంధీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకారమైందని జి ఎస్ ఆర్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు, సిద్ధాంతాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలకు మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. రెండో విడతగా నియోజకవర్గంలో నాలుగు వేల ఇండ్ల మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా తన కృషి తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసాని శాంతా రవి, మారేపల్లి రాజు, రాజేందర్, యూత్ అధ్యక్షులు నాగరాజు, దుబసి కృష్ణమూర్తి, మార్కండేయ, వలి హైదర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పన్నుల,వాణిజ్య శాఖ జాయింట్ కమిషనర్ గా రావుల శ్రీధర్



## శుభాకాంక్షలు తెలిపిన జిల్లా విశ్వబ్రాహ్మణ నాయకులు

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర పన్నుల,వాణిజ్య శాఖ వరంగల్ ఉమ్మడి జిల్లా జాయింట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రావుల శశిధర్ ను వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ముఖ్య సలహాదరు అకోజు సురేందర్ రావు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని వరంగల్ డివిజన్ రాష్ట్ర పన్నుల,వాణిజ్య శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన శశిధర్ కు వోపా నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వోపా రాష్ట్ర సలహాదారులు,తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చోల్లేటి కృష్ణమాచార్యులు, ఉమ్మడి జిల్లా వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలు మరింత అందుబాటులోకి







## పేదల సంక్షేమం, ప్రజల ఆరోగ్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట 108 అంబులెన్స్ సర్వీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల డిసెంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):అనుకోని ప్రమాదాల బారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర సేవలను మరింత అందుబాటులోకి తెచ్చిందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెల్లడించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే చికిత్స అవసరం, దాని కోసం సకాలంలో హాస్పటల్ కు చేర్చి, చికిత్స అందించి, ప్రాణాలు కాపాడేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. ఈ మేరకు శుక్రవారం దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన 108 నూతన అంబులెన్స్ సర్వీస్ ను స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిందన్నారు. ఖరీదైన శస్త్ర చికిత్సలను సైతం పేద ప్రజలకు ఉచితంగా, ప్రభుత్వ దవాఖానలో అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజ ఏంఎంపీ చైర్మన్ నల్ల అండాలు శ్రీరాములు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఏఎన్ఎమ్ వసంత సంపూర్ణ హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ ఫార్మసిస్ట్ నగేష్ ల్యాబ్ టెక్నీషియన్ వేణు కవిత 108 సిబ్బంది ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది. జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న పార్టీ నాయకులు ఓడపల్లి రవీందర్ బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ వరికెల రతన్ జీ ఓడపెల్లి పుల్లయ్య మొలుగూరి రమేష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్ నాయక్ పల్లపు రవి జక్కుల గంగరాజు విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ నిఖిల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు శ్రీరాములు



దేవరుప్పుల డిసెంబర్ 06 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల పరిధి కామారెడ్డిగూడెం గ్రామ బస్ స్టాప్ ఆవరణలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు శ్రీరాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి అని, రాజ్యాంగ శిల్పి, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న అని, అంటరానివారుగా భావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజం బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని, అటువంటి వారిని ఇతర వర్ణముల వారందరూ గౌరవించాలని అన్నారాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న పార్టీ నాయకులు ఓడపల్లి రవీందర్ బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ ఉప్పుల ఉప్పలయ్య వరికెల రతన్ జీ ఓడపెల్లి పుల్లయ్య మొలుగూరి రమేష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్ నాయక్ పల్లపు రవి జక్కుల గంగరాజు విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ నిఖిల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ కు బార్ ఘన నివాళి




వరంగల్ లీగల్: డిసెంబర్ 6 :మేజర్ న్యూస్ (సూర్య) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ల న్యాయవాదులు హనుమకొండ బార్ అసోసియేషన్ సర్దార్ పటేల్ హాల్లో శుక్రవారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ సేవలను ఇరు జిల్లాల న్యాయవాదులు వేనోళ్ళ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ ,మాతంగి రమేష్ బాబు, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్ న్యాయవాదులు అంబరీష్ రావు మంగళపల్లి సదాశివుడు వద్దిరాజు గణేష్ చామర్తి ప్రభాకర్ వినోద్ అనిల్ కృష్ణ తదితరులు హాజరయ్యారు.

## అంబేద్కర్ ఆశయాలను కూని చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్6 మేజర్ న్యూస్(సూర్య)బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనుభావుడికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ వినమ్ర నివాళులర్పించారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశిబుగ్గ జంక్షన్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలెపాక మార్టిన్ లూథర్, ప్రధాన కార్యదర్శి మాదాసి రాజు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏనాడూ అంబేద్కర్ ను పట్టించుకోలేదు అన్నారు. అంబేద్కర్ కు భారత రత్న అవార్డు ప్రకటించింది బిజెపి ప్రభుత్వమే అని గుర్తు చేశారు. రాబోయే తరాలకు స్ఫూర్తిగా ఉండేలా అంబేద్కర్ పేరిట స్ఫూర్తి భవనాలు నిర్మించనున్నారు. అంబేద్కర్ జయంతి,వర్ధంతి సందర్భంగా బిజెపి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని దళిత ద్రోహి ఏలుతున్నాడని పేదల పాలిట యముడిలా తయారై దళితబంధు ఇస్తామని, మూడెకరాల భూమి అని పచ్చి అబద్ధాలే తప్ప మరేమి లేదని అన్నారు.ఎన్నికల సమయంలో జై భీమ్, జై దళితులు అని,ఎన్నికల తర్వాత దళితులను పట్టించుకోని రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి అన్నారు. ఆశయ కోసం దళిత వర్గాల అభివృద్ధి,అభ్యున్నత కోసం రాజ్యాంగం నిర్వహించడం జరిగింది అన్నారు. బహుజనులు అభివృద్ధి చెందాలని రాజ్యాగం లో వారికి సమూచిత స్థానం ఉండాలని కల్పించారు. అలాంటి రాజ్యాగంలో స్వాతంత్రం సాధించుకున్న తరువాత నెహ్రూ మొదటి ప్రధానమంత్రి ఐయ్యాక కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాగాన్ని కుని చేయడం జరిగింది. రాజ్యాంగాన్ని పలుమార్లు మార్పు చేస్తూ తమకు కావాల్సిన విధంగా



మారుస్తూ ఈరోజు రాజ్యాంగాన్ని కూని చేస్తూన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బహుజన వాదులు అందరు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.కేవలం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటే అన్నారు.ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు గడల కుమార్, మైనార్టీ జిల్లా మోర్చా అధ్యక్షులు గోవింద్ సింగ్, 21వ డివిజన్ అధ్యక్షులు కొమకుల నాగరాజు, బిజెపి నాయకులు సిద్దోజు శీను, సుభాష్, అల్లి అజయ్ మరియు ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు నివాళులర్పించిన గుడుసే వాసులు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్6 మేజర్ న్యూస్(సూర్య)డాక్టర్. బీఆర్ అంబేద్కర్ బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో విద్యతో పాటు వారికి సరైన హక్కులను కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించారని జక్కలొద్ధి గుడుసే వాసుల గ్రామ ఉపాధ్యక్షుడు గజ్జ చందు అన్నారు.బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గుడుసే వాసులతో కలిసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు.రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని రామ సురేందర్ నగర్ జక్కలూద్ధి గ్రామ ఉపాధ్యక్షులు గజ్జ చందు అన్నారు.దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త,న్యాయనిపుణుడు,రాజకీయవేత్త,సంఘ సంస్కర్త గా ఎన్నో సేవలు ఈ సమాజానికి అందించారు.ఆయన జీవితాంతం దళిత జాతి సంక్షేమం,స్వేచ్ఛ కోసం కృషి చేశారని తెలిపారు.ఈ నెల డిసెంబర్ 8 తారీకున రామ సురేందర్ నగర్ జక్కలూద్ధి లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి కొండా సురేఖ మురళీధర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ వెన్నెల మరియు అంబేద్కరిస్ట్ %ఎ% డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ లు పాల్గొంటారు అని తెలిపారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామ సురేందర్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు దైద పూర్ణచందర్,చిలగాని రాజు, ఎండి రఫీ,కళాకారుడు ప్రవీణ్, టాక్స్ ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బాధ్యత తల్లిదండ్రులకు కూడా చూసుకోవాలి - ప్రిన్సిపల్ కోటేశ్




శాయంపేట,డిసెంబర్ 6,( సూర్య న్యూస్ ) : విద్యార్థుల బాధ్యత అధ్యాపకులదే కాదని తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందకట్ల కోటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోటేష్ మాట్లాడుతూ విద్యార్థుల బాధ్యత అనేది కేవలం అధ్యాపకులదే కాదని తల్లిదండ్రులు కూడా చూసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చరవానికి బానిసలు కాకుండా, చిరద్వాని ద్వారా కలిగే దుష్పరిణామాలను కూడా తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలని అన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, అధ్యాపకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాలు బాగున్నాయని, అధ్యాపకుల బోధన చక్కగా ఉందని, ప్రిన్సిపాల్, జ్ఞాపక బృందం చాలా చక్కగా విద్యార్థులకు బోధిస్తున్నారని సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు నామని శివ శంకర్,ఎండి యాకుబ్,చింతల రజిత, లింగమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కూని చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





## బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్6 మేజర్ న్యూస్(సూర్య)బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ వినమ్ర నివాళులర్పించారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశిబుగ్గ జంక్షన్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలెపాక మార్టిన్ లూథర్, ప్రధాన కార్యదర్శి మాదాసి రాజు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏనాడూ అంబేద్కర్ ను పట్టించుకోలేదు అన్నారు. అంబేద్కర్ కు భారత రత్న అవార్డు ప్రకటించింది బిజెపి ప్రభుత్వమే అని గుర్తు చేశారు. రాబోయే తరాలకు స్ఫూర్తిగా ఉండేలా అంబేద్కర్ పేరిట స్ఫూర్తి భవనాలు నిర్మించనున్నారు. అంబేద్కర్ జయంతి,వర్ధంతి సందర్భంగా బిజెపి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని దళిత ద్రోహి ఏలుతున్నాడని పేదల పాలిట యముడిలా తయారై దళితబంధు ఇస్తామని, మూడెకరాల భూమి అని పచ్చి అబద్ధాలే తప్ప మరేమి లేదని అన్నారు.ఎన్నికల సమయంలో జై భీమ్, జై దళితులు అని,ఎన్నికల తర్వాత దళితులను పట్టించుకోని రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి అన్నారు. ఆశయ కోసం దళిత వర్గాల అభివృద్ధి,అభ్యున్నత కోసం రాజ్యాగం నిర్వహించడం జరిగింది అన్నారు. బహుజనులు అభివృద్ధి చెందాలని రాజ్యాగం లో వారికి సమూచిత స్థానం ఉండాలని కల్పించారు. అలాంటి రాజ్యగంలో స్వాతంత్రం సాధించుకున్న తరువాత నెహ్రు మొదటి ప్రధానమంత్రి ఐయ్యాక కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యగాన్ని కుని చేయడం జరిగింది. రాజ్యాంగాన్ని పలుమార్లు మార్పు చేస్తూ తమకు కావాల్సిన విధంగా మారుస్తూ ఈరోజు రాజ్యాంగాన్ని కూని చేస్తూన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వన్ని బహుజన వాదులు అందరు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.కేవలం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటే అన్నారు.ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు గడల కుమార్, మైనార్టీ జిల్లా మోర్చా అధ్యక్షులు గోవింద్ సింగ్, 21వ డివిజన్ అధ్యక్షులు కొమకుల నాగరాజు, బిజెపి నాయకులు సిద్దోజు శీను, సుభాష్, అల్లి అజయ్ మరియు ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# గూడ్స్ రైలు భోగిలో పొగలు




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్6,మేజర్ న్యూస్(సూర్య):కాజీపేట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గూడ్స్ రైల్లోని ఓ భోగిలో పొగలు వచ్చిన సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బొగ్గులోడుతో వెళ్తున్నవైటిపివై అనే గూడ్స్ రైలులో పొగలు వస్తున్నాయని ముందస్తు సమాచారంతో స్టేషన్ ఘనపూర్ లో రైల్వే స్టేషన్ లో అధికారులు రైలును ఆపివేశారు. అధికారులు వెంటనే ఫైర్ డిపార్ట్మెంటుకు ఫోన్ చేయడంతో ఫైర్ ఇంజన్ రైల్వే స్టేషన్ కు చేరుకుంది.ఆతరువాత స్టేషన్ మాస్టర్ విద్యుత్తుకు సంబంధించిన కంట్రోలర్ కు సమాచారాన్ని అందించారు. దీంతో సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ వారు పర్మిషన్ ఇవ్వగా ఫైర్ ఇంజన్ తో పొగలు ఆర్పారు. ఎక్కువ మొత్తంలో పొగలు రాకపోవడంతో ప్రమాదం తప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.బొగ్గులరాపిడితో పొగలు లేచాయని ఎటువంటి ప్రమాదం జరుగలేదని రైల్వే అధకారులు తెలిపారు.

# పరకాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..





## పూలమాలవేసి నివాళులు అర్పించిన యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆర్కే..

పరకాల రూరల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్:రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పరకాల ఆర్టీసీ డిపోలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సోదా రామకృష్ణ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర , ఆర్టీసీ ఎస్ టి ఐ కృష్ణకుమారి , ఆర్టీసీ ఎంఎఫ్ రాజశ్రీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ఆర్టీసీ యూనియన్ అధ్యక్షులు. గోవర్ధన్ నాయక్, యూనియన్ సెక్రటరీ. ప్రసాద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, చీఫ్ అడ్వైజర్ సూరయ్య, ట్రెజర్ సునీత మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొచ్చు జెమిని, మడికొండ సంపత్, బొచ్చు సంపత్, బొచ్చు అనిల్, బొచ్చు రాజు, ఆర్టీసీ డిపో స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గ్యారంటీల గారడి ఆరు అబద్ధాలు అరవైఆరు మోసాలు






### ఏడాది కాలం పబ్బం గడిపిన రేవంత్ సర్కార్

### కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పై బిజెపి

### హనుమకొండ జిల్లా ఛార్జ్ షీట్ విడుదల

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ సూర్య:కాంగ్రెస్ గ్యారంటీల గారడి 6 అబద్దాలు 66 మోసాల పేరిట బిజెపి రాష్ట్ర శాఖ ప్రజా చైతన్య కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, బిజెపి నేతలతో కలిసి ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతామని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎంతో ఆరాటపడి, పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదేండ్లు గత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబమయం అయ్యింది. కుటుంబ పాలన పోవాలని, కేసీఆర్ అవినీతి పోవాలని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే వాళ్లు కూడా బీఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వంలో చూసిన అహంకారం, నియంతృత్వం, అవినీతి, వైఫల్యాలను కన్నా ఎక్కువగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తున్నాం అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం అన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం అండగా నిలబడుతోందని, జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధి కోసం కేంద్రం అనేక సహకారాలు అందిస్తోందని తెలిపారు.ఎంజిఎం, కేంద్ర ప్రభుత్వం నిర్మించిన సూపర్ స్పెషలిటీ హాస్పిటల్లో సరిపడా డాక్టర్లు, సిబ్బంది, సరిపోయే మందులు సరఫరా లేక పేద ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ నగరానికి వచ్చి ఒక ప్రైవేట్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం పేద ప్రజల ఆరోగ్యాల మీద వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీప్రసాద్, రావుల కిషన్, గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, ఆర్.పి. జయంత్ లాల్, జిల్లా నాయకులు డి.అమర్నాథ్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్ రావు, బైరి శ్రావణ్ కుమార్, రత్న లక్ష్మి, సంద్ర మధు, చాంద్ పాషా, కందగట్ల సత్యనారాయణ, చొల్లేటి కృష్ణమచారి, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల దేవుడు అంబేద్కర్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్6,మేజర్ న్యూస్(సూర్య):డా.బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ అంటరాని తనాన్ని రూపుమాపడానికి, కృషి చేసిన దళితుల దేవుడు డా. బీఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు దళితులకు గుడి ప్రవేశం, రాజకీయంగా అవకశాలు దక్కుతున్నాయని పేర్కోన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నలిమెల ఏలీయా,రాజ్ కుమార్,మారపాక నాగరాజు, మధుబాబు తదితరులు పాల్గోన్నారు.

### యువత అంబేద్కర్ అడుగు జాడలల్లో నడవాలి

### వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి

### పూలమాలవేసి ఘన నివాళులు

### మున్సిపల్ చైర్పర్సన్ అనిత రామకృష్ణ



పరకాల రూరల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ , వారు మాట్లాడుతూ ఎంత ఎక్కువ కాలం బతికామన్నది ముఖ్యం కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం, అంబేద్కర్ గారు దళిత కుటుంబం నుంచి వచ్చి భారత రాజకీయాల్లో అత్యంత ప్రధాన నాయకునిగా ఎదిగారు భారత రాజ్యాంగం సృష్టించి అందరివాడే నిలిచాడు అని అన్నారు .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ మండల అధ్యక్షులు గోవింద్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీను, సీనియర్ నాయకులు మడికొండ శ్రీను, ఏకు రవికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొచ్చు జెమిని, నాయకులు కొయ్యడ చందర్, గొట్టే రమేష్, బొచ్చు రవి, బొచ్చు బాబు, మడికొండ సంపత్, బొచ్చు సంపత్, బొచ్చు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకోం






హనుమకొండ, డిసెంబర్ 0 6, మేజర్ న్యూస్ సూర్య, భారత రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకునేది లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ లు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కొంతమంది మతోన్మాద శక్తులు అగ్రవర్ణాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని హేళన చేసి మాట్లాడుతున్నారని అన్నారు. ఎవరు భారత రాజ్యాంగం జోలికి వచ్చిన ఊరుకునేది లేదు అని పేర్కొన్నారు. అంబేద్కర్ భారత దేశంలో గొప్ప వ్యక్తిగా భారత రాజ్యాంగం రాసి ఎంతోమంది పేద ప్రజా బ్రతుకుల్లో వెలుగులు నింపిన గొప్ప మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు . గొప్ప సంఘసంస్కర్తగా, రాజ్యాంగా నిర్మాతగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన గొప్ప మహానీయుడు. ఆయన వర్ధంతిని స్మరించుకుంటూ ఎంతోమంది ఆయనను గొప్ప వ్యక్తిగా పూజిస్తున్నారని తెలిపారు.

ఎన్నో కుల అసమానతల నుండి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు. ఆయన అనుభవించిన చీకటి బ్రతుకులలో నుండి మనలను విడిపించడం కోసం పోరాడిన యోధుడు అన్నారు. నిమ్న వర్గాల ఆశాజ్యోతి. ఈ రోజు మనం ఆయనను స్మరించుకుంటూ ఆయన ఆశయాల వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగాలి. భారతదేశంలో ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన గొప్ప వరంగా చెప్పవచ్చు. నేటితరం యువత విద్యార్థులు ఆయన ఆశయాల కోసం ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ,జిల్లా సహాయ కార్యదర్శి పరిమళ ,జిల్లా కమిటీ సభ్యులు సాయికిరణ్, అజయ్, ప్రదీప్ రాజ్ కుమార్ ,అభిషేక్, సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు

## 4.తరగతి ఉద్యోగుల సంఘం పరకాల యూనిట్ కోశాధికారి నవీన్ ను తొలగింపు

పరకాల రూరల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్:తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పరకాల సమితి యూనిట్ పరది నడికుడ ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే గోవిందు నవీన్ అనే ఒక ఉద్యోగి తాను గతంలో తెలంగాణ పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం పరకాల సమితి యూనిట్ శాఖ పక్షాన సమితి కోశాధికారిగా పనిచేసి ఉన్నారు. కానీ ఈ మధ్యకాలంలో తాను సంఘం యొక్క కార్యకలాపాలను తప్పు పట్టిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు సంఘ బైల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడు. కావున నవీన్ ను తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పరకాల సమితి యూనిట్ శాఖ నుంచి బాధ్యతలు నుండి తొలగిస్తున్నట్లు. తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా. అధ్యక్షులు. నేరెళ్ల విజయకుమార్. మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి. చాగంటి రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సభ్యుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సదర్ గోవింద్ నవీన్ ప్రవర్తిస్తుండడం సంఘానికి చెడ్డపేరుగా భావిస్తూ అతన్ని శాశ్వత సభ్యత్వాన్ని రద్దు చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. పరకాల సమితి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు యాట సారంగపాణి ప్రధాన కార్యదర్శి కోమరాజ అశోకులు జిల్లా సంఘానికి ఇచ్చిన తీర్మానం మేరకు అతనిపై వేటు వేయడం జరిగిందని జిల్లా సంఘ అధ్యక్షులు నేరెళ్ల విజయకుమార్ గారు మరియు ప్రధాన కార్యదర్శి చాగంటి రవి గారు తెలియజేశారు సంఘానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు ఉంటాయని శాశ్వత సభ్యత్వాలు రద్దు చేయబడతాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుల. అంకుశావళి. అసోసియేట్ అధ్యక్షులు. రామకృష్ణ. జిల్లా కోశాధికారి. మాడుగుల రాజమౌళి. జిల్లా కోఆప్షన్ నెంబర్ సయ్యద్ నజీర్ మరియు కో ఆప్షన్ చెరుకు సదానందం మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## కార్మిక హక్కుల సాధనకై జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

### 8వ తేదీ బంద్ పిలుపుకు హమాలీలు వినతి పత్రం




పరకాల రూరల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్: పరకాల వ్యవసాయ మార్కెట్ లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్మిక హక్కుల సాధనకై జిల్లా మహాసభలు విజయవంతం చేయడానికి ఈనెల 8వ తేదీ న బందుకు పిలుపు ఇస్తూ శుక్రవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డికి మెమోరాండం అందజేశారు. పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఒకరోజు బందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హమాలీల కార్మిక సంఘం నాయకులు, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మన గ్రోమోర్ ప్రారంభం





## రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ముందంజ

### కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం. శ్రీనివాస్ రెడ్డి

నర్సింహులపేట డిసెంబర్ 6 సూర్యా మేజర్ న్యూస్. రైతులకు మెరుగైన సేవలు అందించడంలో రాష్ట్రంలోని మన గ్రోమోర్ ముందంజలో ఉంటుందని కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన "మన గ్రోమోర్" సెంటర్ ను కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ప్రారంభించారు. మండల కేంద్రంలో నూతన గ్రోమోర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని.. ఈ సంస్థ ఏర్పాటు చేసిన సిబ్బందికి ఏఓ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి కోరమండల్ కంపెనీ జోనల్ డీజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు మన గ్రోమోర్ సేవలను మండలంలోని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. రైతులకు అందుబాటులో సరసమైన ధరలకు ఎరువులు, పురుగు మందులు ఈ సెంటర్ ద్వారా లభ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందిచాలన్న సంకల్పంతోనే నర్సింహులపేట మండలంలో నెలకొల్పేమన్నారు. రైతు సంక్షేమం కోసమే మన గ్రోమోర్ పనిచేస్తుండటంతో సత్ఫలితాలు ఇస్తున్నాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరియా మేనేజర్ శివ కోటిరెడ్డి, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ఏవి రాజేష్, హెచ్ఆర్ ప్రదీప్, కంపెనీ శాస్త్రవేత్త వంశీ, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ మహేష్,
రిటైల్ కంట్రోలర్ వీరమల్లు, స్టోర్ మేనేజర్ అశోక్,ఏవో వినయ్ కుమార్, ఏ ఈ ఓ లు, మన గ్రోమోర్ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు మంద సురేందర్ రెడ్డి, అచ్చు నాయక్, అల్వాల నవీన్, సుంకరి కృష్ణ, కసిరెడ్డి లింగారెడ్డి, కొంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..



## పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎంపీడీవో ఆంజనేయులు

పరకాల రూరల్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్: పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఆంజనేయులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ ,పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .